GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

T MEDIA

మెయిన్ : సోమవారం- జనవరి 22-2024 పేజీలు : 3

డిజిటల్ మీడియాలో అగ్రగామిగా ఉన్న స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో పనిచేయడానికి, జిల్లా, నియోజక వర్గ, మండల ఇంచార్జీలు, విలేకరులు కావలెను.

విలేకరులు కావలెను.

Regd. No. 100/20

T MEDIA

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి

8500515365, 7382990365, 8919710365

## ఆధ్యాత్మిక పరవశం.. దివ్యమంగళ రూపం

**- నేడు 10 లక్షల దీపాల కాంతుల్లో అయోధ్య రామయ్య**

**-పోలీసులు, సీఆర్‌పీఎఫ్ పహారా**

**- భారీ ర్యాలీగా వచ్చిన నాగసాధువులు**

**టి మీడియా, జనవరి 21,అయోధ్య :**శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ వేడుకను పురస్కరించుకొని అయోధ్యలో పలు ప్రత్యేక కార్యక్రమాలు భక్తులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం అయోధ్య ప్రత్యేక శోభనుసంతరించుకోనుంది. సాయంత్రం పది లక్షల దీపాలతో అయోధ్య నగరాన్ని అలంకరించ నున్నట్లు రామజన్మభూమి ట్రస్టు తెలిపింది.

అందుకోసం దేశీయంగా తయారు చేసిన మట్టి ప్రమిదలనే ఉపయోగించ నున్నట్లు పేర్కొంది. రామ మందిరం సహా రామ్ కీ పైడీ, కనక్ భవన్, గుప్తర్ ఘాట్, సరయు ఘాట్, లతా మంగేష్కర్ చౌక్, మనిరామ్ దాస్ చవానీ వంటి ప్రముఖ ప్రదేశాలన్నింటినీ దీపాలతో అలంకరిస్తామని తెలిపింది.మరోవైపు ప్రాణప్రతిష్ఠ ళ దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ సోమవారం సాయంత్రం తమ ఇళ్లు, దుకాణాలు, వ్యాపార సముదాయాల్లో దీపాలు వెలిగించాలని ఇప్పటికే ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం గత ఏడేళ్లుగా అయోధ్యలో దీపోత్సవం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ప్రాణప్రతిష్ఠ సందర్భంగా జనవరి 22న ఈ కార్యక్రమాన్ని





ప్రత్యేకంగా ఏర్పాటు చేయనుంది... దాదాపు 1100 టన్నుల పూలను అలంకరణ కోసం ఉపయోగిస్తున్నారు.పూలపై జై శ్రీరామ్ అనే అక్షరాలు వచ్చేలా ప్రత్యేకంగా అలంకరిస్తున్నారు. అటు అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ సందర్భంగా యాగం నిర్వహిస్తున్న యాగశాలకు సమీపంలో భక్తులు నిరంతరాయ రామనామం జపిస్తున్నారు. 9 రోజుల పాటు ఈ అఖండ రామనామం జపం సాగనుంది.పవిత్ర అయోధ్యలో పండుగ వాతావరణం కన్పిస్తోంది. రామాలయ ప్రాణప్రతిష్ట సందర్భంగా నాగ సాధువులు సందడి చేశారు. భారీ ర్యాలీగా అయోధ్యకు నాగసాధువులు తరలివచ్చారు. స్థానికులు వాళ్లకు ఘనస్వాగతం పలికారు. నాగసాధువుల కర్రసాము, కత్తిసాము అందరిని ఆకట్టుకుందిఆలయం కట్టుదిట్టమైన భద్రతా వలయంలో ఉంది. ప్రధాన ఆలయానికి వెళ్లే దారుల్లో అడుగడుగునా భద్రతను పెంచారు. ఏటీఎస్ కమాండోలు, పోలీసులు, సీఆర్‌పీఎఫ్ పహారా కాస్తున్నారు.

## సమాజంలో విద్వేష వ్యాప్తికి
## ఆరెస్సెస్, బీజేపీ కుట్ర

**కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ**

**టీ మీడియా, జనవరి 21, అరుణాచల్ ప్రదేశ్ :**



మతం, కులం, భాష ఆధారంగా ప్రజలు ఒకరితో ఒకరు విభేదించేలా ఆరెస్సెస్, బీజేపీ సమాజంలో విద్వేషాన్ని వ్యాప్తి చేస్తున్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి వారి సంపదను తమ గుప్పిట్లోకి తీసుకోవడమే కాషాయ నేతల ఉద్దేశమని అన్నారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా రాహుల్ ఆదివారం అసోం-అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దు ప్రాంతం రాజ్‌ఘఢ్‌లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.భారత్ జోడో యాత్రలో యువత నిరుద్యోగం గురించి కలత చెందుతూ ఫిర్యాదు చేశారని, ఇక రైతులు తమ పంటలకు సరైన ధర రావడం లేదని ఆవేదన చెందారని అన్నారు. ఇప్పుడు మీ గళం మరోసారి వినేందుకు భారత్ జోడో న్యాయ్ యాత్రతో మళ్లీ ప్రజల ముందుకు వచ్చానని చెప్పారు. యువత స్కూల్, కాలేజ్ విద్య కోసం రూ లక్షలు వెచ్చించినా ఉద్యోగం రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. నోట్ల రద్దు, జీఎస్టీ కారణంగా చిరు వ్యాపారులు దెబ్బతిన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కేవలం కొద్దిమంది పారిశ్రామికవేత్తల బాగు కోసం పనిచేస్తోందని మండిపడ్డారు. దేశంలో అత్యంత అవినీతిపరుడైన సీఎం హిమంత బిశ్వ శర్మేనని అసోం సీఎంపై విరుచుకుపడ్డారు. తమ యాత్ర రాహుల్ గాంధీ ప్రయాణం కాదని, ఇది అసోం ప్రజల ప్రయాణమని అన్నారు.

## రాష్ట్రానికి రాజధాని లేకపోవడం దురదృష్టకరం

**వైఎస్ షర్మిల**



**టీ మీడియా, జనవరి 21, అమరావతి :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల ఆదివారం విజయవాడలోని కానూరులోని కల్యాణ మండపంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికార వైసీపీ ప్రభుత్వం, టీడీపీ చంద్రబాబు గత పాలనపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం నుంచి ఏపీ వీడిపోయినప్పుడు ఏపీకి లక్ష కోట్లు అప్పు ఉండగా చంద్రబాబు పాలనలో రెండు లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారని విమర్శించారు.వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మరో 6న్నర లక్షల అప్పులు చేసి మొత్తం 10 లక్షలకు పైగా రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని దుయ్యబట్టారు. చేసిన అప్పులతోనైనా అభివృద్ధి జరుగలేదని, చంద్రబాబు, వైఎస్ జగన్ (%ూ జీుస్త్రుఱ%) దోచుకోవడం.. దాచుకోవడం లాంటి చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. రాష్ట్రానికి రాజధాని లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. మూడు రాజధానులన్నారు. ఒక్కటైనా లేకుండా చేశారని ఆమె వ్యాఖ్యానించారు. 10 సంవత్సరాలలో ఏపీలో ఎక్కడా కూడా ఒక్క మెట్రో లేదని, రాష్ట్రానికి ఒక్క భారీ పరిశ్రమ రాలేదని ఆరోపించారు. రాష్ట్రానికి కనీసం రోడ్లు వేసింది లేదని పేర్కొన్నారు. ఎక్కడా చూసిన ఇసుక, మైనింగ్, లిక్కర్ మాఫియానేనని వివరించారు.

## ఇంకో 7-8 స్థానాలు గెలిచి ఉంటే
## హంగ్ వచ్చేది

**బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**టీ మీడియా, జనవరి 21, హైదరాబాద్:**



అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ ఇంకో 7-8 స్థానాలు గెలిచి ఉంటే రాష్ట్రంలో హంగ్ వచ్చేదని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తక్కువ ఓట్ల తేడాతో 14 చోట్ల ఓటమి పాలయ్యామని చెప్పారు. తెలంగాణ భవన్‌లో జరిగిన మల్కాజిగిరి లోక్‌సభ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ దొంగ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. కారు కేవలం సర్వీసింగ్‌కు వెళ్లిందని, మళ్లీ రెట్టింపు వేగంతో పరుగెత్తుతుందని చెప్పారు. ”200 యూనిట్ల లోపు విద్యుత్ బిల్లులు జనవరి నుంచి కట్టద్దని రేవంత్ రెడ్డి.. నవంబర్ నుంచే కట్టద్దని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. వారి మాటలనే నేను గుర్తు చేస్తుంటే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు విధ్వంసకర మనస్తత్వంగా కనిపిస్తుందట! సోనియా గాంధీకి ప్రజలు కరెంట్ బిల్లులు పంపేలా బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, నేతలు ప్రజలను సమాయాత్తం చేయాలి. నిరుద్యోగ భఅతిపై తప్పించుకున్నట్లే.. పాలమూరు - రంగారెడ్డికి జాతీయ హెూదాపై కాంగ్రెస్ మాట మార్చింది. పార్టీ కమిటీలు పూర్తి చేయకపోవడం వల్ల నష్టం జరిగింది.. ఇక ముందు అలా జరగదు. మూడు నెలలకోసారి అన్ని కమిటీల సమావేశాలు నిర్వహిస్తాం. ప్రధాని మోదీ, సీఎం రేవంత్‌కు భయపడే పార్టీ భారాస కాదు. దిల్లీలో తెలంగాణ గొంతుక వినబడాలంటే గులాబీ పార్టీ గెలవాలి” అని కేటీఆర్ అన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలు ఇప్పట్లో లేనట్టే.!

- **అంటే అవుననే అంటున్నారు. మరి గ్రామాల్లో పాలన ఎలా.?**
- **సర్పంచ్‌ల ప్లేస్‌లో ఎవరిని నియమిస్తారు.?**

**టీ మీడియా, జనవరి 21, పెద్దపల్లి జిల్లా :**

సర్పంచ్‌లకు ఉన్న చెక్ పవర్‌ను ఎవరికి ఇస్తారు గ్రామాల్లో పాలనను ఎవరు కొనసాగిస్తారు అనేక అంశాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ప్రభుత్వం పంచాయతీ రాజ్ అధికారులపై ఉన్నది.అయితే వచ్చే నెల 1వ తేదీతో ఇప్పుడు ఉన్న సర్పంచ్‌ల పదవికాలం ముగుస్తుంది మరి మరికొన్ని రోజులు సర్పంచ్‌ల పదవికాలాన్ని కొనసాగిస్తారా లేక ప్రత్యేక అధికారులను నియమిస్తారా..? వచ్చే నెల 1వ తేదితో సర్పంచ్‌ల పదవి కాలం ముగుస్తుంది. అయితే ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహణ కష్టం అని భావిస్తున్నారు ప్రభుత్వ పెద్దలు. ఎన్నికల నిర్వహణకు కనీసం 3 నెలల సమయం కావాలి అంటున్నారు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు. కానీ అంత సమయం లేకపోవడంతో ఈ సర్పంచ్‌ల పదవి కాలాన్ని పొడిగిస్తారా లేక ప్రత్యేక అధికారి పాలన పెడతారా అనేది స్పష్టం చేయడం లేదు ప్రభుత్వం. గ్రామాల్లో ఉన్న సమస్యలు, కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తాం అని చెప్పిన 6 గ్యారెంటీలు ఎలా.? అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయితీ సర్పంచ్‌లు. మరోవైపు గ్రామసభలు పెడితే 6 గ్యారెంటీలతో పాటు, ఇతర హామీలపై ప్రభుత్వాన్ని, అధికారులను ఎక్కడ నిలదీస్తారో అని ఎన్నికలను వాయిదా వేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం అని అంటున్నారు గ్రామ సర్పంచ్‌లు. సర్పంచ్‌ల పదవికాలం ముగియడంతో గ్రామ పంచాయితీ చెక్ పవర్ ఎవరికి ఇస్తారో అనేది ఇంకా స్పష్టం కావాల్సి ఉంది. అయితే ఎంపిడిఓతో పాటు గ్రామ కార్యదర్శికి ఇస్తారా.. లేక ఎమ్మార్వో, పంచాయతీ రాజ్ ఇంజనీర్‌లకు ప్రత్యేక బాధ్యతలు ఇస్తారా.. అదీకాక 4 గ్రామాలకు ఒక్క మండల స్థాయి అధికారిని ఇంచార్జిగా నియమించి వారికే చెక్ పవర్ ఇస్తారా.? అనే అంశం ఇంకా తేలాల్సి ఉంది. అయితే గతంలో 4,5 గ్రామాలకు ఒక్క మండల స్థాయి అధికారిని నియమించి గ్రామ కార్యదర్శికి చెక్ పవర్ ఇచ్చారు. ఈసారి కూడా గతం మాదిరిగానే చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అధికారంలో ఉన్నా.. సమయానికి గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించలేదు. ఈసారి కూడా అదే తరహా వ్యవహరిస్తోంది అంటున్నారు సర్పంచ్‌లు. అసలే గ్రామాల్లో రైతులకు రైతు బంధు అమలు చేయలేదు. ఎన్నికల్లో గెలవగానే 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తాం అని చెప్పిన సీఎం ఇప్పటివరకు దానిపై సమీక్ష జరపలేదు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం కరెంట్ కోతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఈ




నేపథ్యంలో ఎన్నికలను నిర్వహిస్తే గెలువం అనే భావనలో కాంగ్రెస్ పార్టీ ఉన్నట్టు తెలుస్తోంది. అందుకే ప్రత్యేక అధికారి పాలన తేవాలని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. గ్యారెంటీలు అమలు చేసి కొన్ని పథకాలు లబ్ధిదారులకు అందించాక గ్రామ పంచాయతీ ఎన్నికలకు పోతే లాభం చేకూరుతుంది అని భావిస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా మెజారిటీ సర్పంచ్‌లు బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన వారే ఉన్నారు. అంతేకాదు గ్రామాల్లో బీఆర్‌ఎస్‌కు బలమైన క్యాడర్ ఉంది. ఇలాంటి సమయంలో ఎన్నికలకు వెళ్తే బీఆర్‌ఎస్‌కు మేలు జరుగుతుందని అని అంటున్నారు. అందుకే ప్రత్యేక అధికారి పాలన పెట్టి గ్రామాల్లో కొన్నైనా హామీలు అమలు చేసి ఎన్నికల్లోకి వెళ్లాలని భావిస్తోంది అని సమాచారం. అందుకే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఆచితూచి వ్యవహరిస్తోంది అని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.



## సాగర్ డ్యాం వద్ద ఉద్రిక్తత

**టి మీడియా, జనవరి 21,నల్గొండ :** రెండు రాష్ట్రాల మధ్య నీ టి పంచాయితీ దేశ రాజధాని హస్తినకు చేరింది. దీంతో ఢిల్లీలో జనవరి 17న కేంద్ర జలశక్తి శాఖ సమావేశం తరువాత.. సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కృష్ణా బోర్డు పరిధిలోకి తీసుకుంటున్నట్లు ప్రకటించింది.దీనికి మాత్రం తెలంగాణ ప్రభుత్వం సమ్మతించలేదు. అప్పటి నుండి నిబంధనలు మారాయంటూ ఎన్ఎస్పీ సిబ్బంది, అధికారులను సీఆర్పీఎఫ్ బలగాలు ఏపీ వైపు వెళ్లకుండా 13వ నంబరు గేటు వద్దే నిలిపి వేస్తున్నారు. 13వ నంబరు గేటు దాటి రావొద్దంటూ హెచ్చరికలు జారీ చేసినట్లు తెలంగాణ ఉద్యోగులు, ఇంజనీర్లు చెబుతున్నారు.విధులు నిర్వర్తించేందుకు ఏపీ వైపు ఉన్న కంట్రోల్ రూమ్ వద్దకు సీఆర్పీఎఫ్ బలగాలు తెలంగాణ ఉద్యోగులను అనుమతించడం లేదు.జల వివాదం కొలిక్కి రాకపోవడంతో నాగార్జున సాగర్ డ్యాం నిర్వహణ పనులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతలు ఎవరివనేది నేటికీ స్పష్టత లేకపోవడంతో డ్యాం నిర్వహణ పనులు అస్తవ్యస్తంగా మారాయి.ఈ నేపథ్యంలో ఈ నీటి సంవత్సరం జూన్ నుంచి మే వరకు ప్రారంభం కావడానికి మరో ఐదు నెలల సమయం మాత్రమే ఉండడంతో సాగర్ ప్రధాన డ్యాం నిర్వహణ పనులు చేపట్టాల్సి ఉంది.ప్రధాన డ్యాంపై కుడికాల్వ గేట్లపైన, సూట్ గేట్లు, క్రస్ట్ గేట్లకు గ్రీసింగ్, రబ్బరు సీళ్ల మరమ్మతులు, రూఫ్‌లకు సర్వీసింగ్ చేయడంవంటి పనులు చేయాల్సి ఉంది.సాధారణంగా ప్రతి ఏటా డిసెంబర్ నుంచి ఈ పనులను ప్రారంభిస్తుం టారు. ఏటా వానాకాలంలో ఎగువ నుంచి వచ్చే నీటినిలువకు ప్రాజెక్టును సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది. కానీ, తెలంగాణ ఇంజనీర్లను 13వ నంబరు గేటు దాటి రానివ్వక పోవడంతోపాటు, పనులు కూడా చేపట్టవద్దని సీఆర్‌పీఎఫ్ బలగాలు చెబుతున్నాయి.తమ అధీనంలో ఉన్న 13వ గేటు వరకే ప్రాజెక్టు నిర్వహణ పనులు చేస్తున్నామని, డ్యాం మొత్తం అప్పగిస్తే తప్ప పూర్తి చేయలేమని తెలంగాణ అధికారులు చెబుతున్నారు. దీంతో జూన్‌లో ఎగువ నుంచి వరదలు వస్తే పరిస్థితేంటని ఆందోళన వ్యక్తమవుతోంది.

## ఆఫ్ఘన్‌లో కుప్పకూలిన అంబులెన్స్ ఫ్లైట్

**ఆరుగురు గల్లంతు**

**టీ మీడియా, జనవరి 21, న్యూఢిల్లీ :**



అఫ్ఘనిస్థాన్‌లో ఘోరం జరిగింది. భారత్‌కు చెందిన ఓ ప్రయాణికుల విమానం కుప్పకూలింది. ఆఫ్ఘనిస్తాన్‌లోని బదక్షన్ ప్రాంతంలో ప్రయాణికులతో వెళ్తున్న విమానం ఆదివారం ఉదయం కూలిపోయింది. ఆఫ్ఘనిస్తాన్ న్యూస్ ఏజెన్సీ ప్రకారం.. అఫ్గానిస్తాన్‌లో తోప్‌ఖానా పర్వతాల్లో విమానం కూలిపోయిందని.. ఈ ఘటన ఆదివారం ఉదయం జరిగిందని పేర్కొంది. అయితే, విమానం వెళ్లాల్సిన మార్గంలో కాకుండా వేరే మార్గంలో ప్రయాణించిందని.. ఆదివారం ఉదయం బదక్షన్‌లోని జెబాక్ జిల్లాలోని పర్వత భూభాగాన్ని ఢీకొట్టినట్లు ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వం సైతం నిర్ధారించింది. ప్రాథమిక సమాచారం ప్రకారం, కిరణ్, మింజన్ జిల్లాలు.. బదక్షన్‌లోని జెబక్ జిల్లాలలో విస్తరించి ఉన్న తోప్‌ఖానా పర్వత ప్రాంతాలలో ప్రయాణీకుల విమానం కూలిపోయిందని అధికార వర్గాలు తెలిపాయి. అయితే, విమానం రకం, విమానంలో ఉన్న ప్రయాణికుల సంఖ్య ఇంకా నిర్ణయించలేదని ప్రావిన్స్‌లోని భద్రతా అధికారులు తెలిపారు. అయితే, ముందుగా.. కుప్పకూలిన విమానం భారతదేశానికి సంబంధించినదని వార్తలొచ్చాయి. భారత్ నుంచి మాస్కోకు వెళుతుండగా విమానం క్రాష్ అయిందని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన డీజీసీఏ.. అది భారత విమానం కాదని పేర్కొంది. భారత్ నుంచి ఆ సమయంలో షెడ్యూల్డ్ ఫ్లైట్స్ లేవన్న భారత అధికారులు.. ప్రమాదానికి గురైంది భారత విమానం కాదని నిర్ధారించాయి. కుప్పకూలిన విమానం మొరాకోలో రిజిస్టర్ అయిన విమానంగా అధికారులు గుర్తించారు.

## భారత్‌లో పర్యటించనున్న యుఎన్‌జిఎ అధ్యక్షుడు

**టీ మీడియా, జనవరి 21, వాషింగ్టన్ :**



ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు డెన్నిస్ ఫ్రాన్సిస్ భారత్ పర్యటించనున్నారు. జనవరి 22 నుండి 26 వరకు భారత్‌లో ప ర్యటించనున్నారని, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌తో భేటాకానున్నారని ఆయన అధికారిక కార్యాలయం ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. న్యూఢిల్లీ, జైపూర్, ముంబయిలో పర్యటించనున్నారని పేర్కొంది. తన ఐదు రోజుల పర్యటనలో ఫ్రాన్సిస్ భారతదేశ నేతలతో ద్వైపాక్షి క చర్చలు నిర్వహిస్తారు. స్థిరత్వం, బహుపాక్షికత, డిజిటల్, పబ్లిక్ మౌలిక సదుపాయాలకు సంబంధించిన పలు కార్యక్రమాల్లో పాల్గంటారు. న్యూఢిల్లీలో విదేశాంగ మంత్రి జైశంకర్‌తో నిర్వహించే సమావేశంలో భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు, భారత్ ఒప్పందం, ఐరాసకు అందించే సహకారంపై చర్చలు జరగనున్నాయి. 2024 ఏప్రిల్ 15-19 మధ్య న్యూయార్క్‌లో నిర్వహించే 'ఇనాగ్యురల్ సస్టైనబిలిటీ వీక్' , సెప్టెంబర్‌లో జరగనున్న 'సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్' కార్యక్రమాల్లో పాల్గనేందుకు భారత్‌ను ఆహ్వానించనున్నారు. శాంతి,పురోగతి, శ్రేయస్సు మరియు సుస్థిరత థీమ్‌పై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ వరల్డ్ అఫైర్స్‌లో ఫ్రాన్సిస్ ప్రసంగించనున్నారని ఆయన కార్యాలయం తెలిపింది. అలాగే రాజ్‌ఘాట్‌లో మహాత్మాగాంధీ స్మారక చిహ్నానికి నివాళులు అర్పించడంతో పాటు పలు బహిరంగ కార్యక్రమాల్లో పాల్గొనున్నారు.



## ఏ ఎస్ పి పోరిక మౌనిక కు
## పాకాల సన్మానం

**-సీత రామ చంద్రస్వామి శాలువ తో సత్కారం**

**టి మీడియా, జనవరి 21, భద్రాచలం :**ఖమ్మం ఏఎస్పి గా ఛార్జ్ తీసుకున్న పోరిక మౌనిక ఐపీఎస్ ను దక్షిణ అయోధ్యగా పిలవబడే భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి శాలువాతో సత్కరించిన పాకాల దుర్గాప్రసాద్ కాంట్రాక్టర్ ఐ టి సి పి ఎస్ పి డి.లిఈ సందర్భంగా పాకాల దుర్గాప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ.భద్రాచల ఏజెన్సీ ప్రాంత మట్టిలో వెలసిన విలువైన మాణిక్యం పోరిక మౌనిక.. అని అభినందించారు.దక్షిణ అయోధ్య గా పిలవబడే మన భద్రాచల స్థానికులు.. చదువుల తల్లి పోరిక మౌనిక. ఐపీఎస్.. మన ప్రాంత వాసి కావటం హర్షణీయం అని పాకాల దుర్గాప్రసాద్ అన్నారు.యువత చదువు.. అనే మార్గాన్ని ఎంచుకుంటే వారిని విజయం తప్పకుండా వరిస్తుంది అని నిరూపించిన మన భద్రాచల వాసి పోరిక మౌనిక. ఐపీఎస్ అనీ, మన జీవన అభ్యున్నతిని సాధించే మార్గంలో ఎన్ని వడిదుడుకులు వచ్చినా కెరీర్ విషయం లో అనుకున్న గమ్యాన్ని చేరుకుంటే ఆ జీవితం ధన్యం అని నేను ప్రగాఢంగా నమ్ముతాను అని అంటున్న దుర్గాప్రసాద్ పాకాల..ఏం సాధిస్తుంది లే ఆ..ఆడ పిల్ల, ఏజెన్సీ వాసి, అని అనుకున్న ఎందరికో గుణపాఠం నేర్పేలా.. తాను కోరుకున్న గమ్యాన్ని చేరుకుని యువత గర్వించే దిశగా విజయ పతాకాన్ని ఎగరవేసిన పోరిక మౌనిక ఐపీఎస్ ను.. భవిష్యత్ పట్ల ఆలోచన కలిగిన యువత ఆదర్శంగా తీసుకొని మీ అభ్యున్నతికి బాటలు వేసుకోవాలని సూచించిన పాకాల దుర్గాప్రసాద్.

# భారత్‌లో 8శాతం పెరిగిన విద్యుత్ వినియోగం

**టీ మీడియా, జనవరి 21, న్యూఢిల్లీ :**
ఆర్థిక సంవత్సరం ఏప్రిల్–డిసెంబర్ మధ్య కాలంలో భారత్‌లో విద్యుత్ వినియోగం సుమారు 8 శాతం పెరిగి 1,221.15 బిలియన్ యూనిట్లకు చేరుకుంది. 2022–23లో ఏప్రిల్–డిసెంబర్ లమధ్య విద్యుత్ వినియోగం 1,132.11 బిలియన్ యూనిట్ల వద్ద నిలిచినట్లు ఆదివారం నివేదిక తెలిపింది. 2022–23 ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ వినియోగం 1,504.26 యూనిట్లతో పోలిస్తే.. 2021–22 ఆర్థిక సంవత్సరంలో నమోదైన 1,374.02 బిలియన్ యూనిట్ల కంటే అధికంగా నిలిచింది 2023 వేసవిలో దేశ విద్యుత్ వినియోగం 229 గిగా వాట్ల (జిడబ్ల్యు) కు చేరుకుంటుందని విద్యుత్ శాఖ అంచనావేసింది. అకాల వర్షాల కారణంగా ఏప్రిల్–జులైలో డిమాండ్ అంచనా స్థాయికి చేరుకోలేదు. కానీ జూన్‌లో గరిష్ట డిమాండ్ 224.1 జిడబ్ల్యు కొత్త గరిష్టస్థాయిని తాకింది. జులైలో 2.9.03 జిడబ్ల్యుకి



పడిపోయింది. తిరిగి ఆగస్టులో గరిష్టడిమాండ్ 238.82 జిడబ్ల్యులకి చేరుకుంది. సెప్టెంబర్‌లో రికార్డుస్థాయిలో 243.27జిడబ్ల్యులకి చేరుకోగా, అక్టోబర్‌లో గరిష్ట డిమాండ్ 222.16జిడబ్ల్యు, నవంబర్‌లో 204.77జిడబ్లు, డిసెంబర్‌లో 213.62 జిడబ్ల్యుగా ఉంది. నిపుణుల అంచనాల ప్రకారం. గతేడాది మార్చి, ఏప్రిల్, మే, జూన్ నెలల్లో వర్షాలు విస్తారంగా కురవడంతో విద్యుత్ వినియోగంపై ప్రభావం పడింది. అయితే తేమ వాతావరణ పరిస్థితుల కారణంగా ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్‌లలో విద్యుత్ వినియోగం పెరిగిందని అన్నారు. పండుగల ప్రభావంతో పారిశ్రామిక కార్యకలాపాలు పుంజుకున్నాయని చెప్పారు. 2013–14 నుండి 2022–23 వరకు విద్యుత్ డిమాండ్ 50.8 శాతం పెరిగిందని డేటా తెలిపింది. గరిష్ట విద్యుత్ డిమాండ్ 2013–14లో 136 గిగావాట్ల నుండి సెప్టెంబర్ 2023 నాటికి 243 గిగావాట్లకు పెరిగింది.

## మాదిగ ఉప కులాల వర్గానికి చెందిన ఎంపీ అభ్యర్థిగా టికెట్ తెచ్చుకున్న వారికి పూర్తి మద్దతు

- మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపకుడు బొంకూరి కైలాసం

**టీ మీడియా, జనవరి 21, పెద్దపల్లి:**


పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కమాన్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని, వ్యవస్థాపక అధ్యక్షుడు కైలాసం మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అయినా, బిజెపి పార్టీ అయినా, బీఎస్పీ పార్టీ అయినా, టిడిపి పార్టీ అయినా పెద్దపల్లి ప్రాంతానికి చెందిన మాదిగ ఉపకులాల వర్గానికి చెందిన 59 కులాలలో ఎంపీ అభ్యర్థిగా ఎంపీ టికెట్ తెచ్చుకున్న వారికి మా మహనీయుల ఆశయ సాధన సంఘం పూర్తిగా మద్దతు చేస్తుంది. అదేవిధంగా మాదిగ ఒకే కులానికి చెందిన వారిని గెలిపిస్తామని మాదిగ కులానికే పని చేసే విధంగా ప్రకటిస్తూ పెత్తందారులే విభజించి పాలించే రోజులలో మనం కూడా విభజించడం అనేది కరెక్ట్ కాదు అందుకని 59 కులాలలో కూడా విభజించి ఎంపీ టికెట్ ఇచ్చేలాగా కొంతమంది ప్రకటిస్తున్నారు. ఎంపీ 59 కులాలకు పని చేసే విధంగా ఉండాలని అంతేగాని మన స్వార్థం కొరకు 59 కులాలను వేరు చేసి మాట్లాడడం అనేది సరికాదని ఇప్పటికైనా 59 కులాలను కలుపుకొని 59 కులాలలో ఏ కులానికి అయినా అందరు సహకరించి ఎంపీగా గెలిపించుకోవాలనే బాధ్యత ఉన్నది అంతేగాని విభజించి పాలించడం అనేది మానుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహనీయుల ఆశయ సాధన సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఇంటి సామాగ్రి వితరణ

**టీ మీడియా, జనవరి 21, చింతూరు :**


అగ్ని ప్రమాదం సంభవించి సర్వం కోల్పోయిన గిరిజన కుటుంబానికి ఇంటి నిర్మాణానికి కావలసిన సిమెంట్ రేకులు ఇనుప పైపులు 32 వేల రూపాయల విలువగల సామాగ్రిని జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందజేశారు. మండలంలోని పేగ పంచాయతీ అల్లిగూడెం గ్రామంలో జనవరి 11వ తేదీన అగ్ని ప్రమాదానికి గురై మడకం సీతయ్య అనే గిరిజనడి ఇల్లు ఖాళీ బుగ్గి అయింది. ఇంట్లో నిత్యాసర సామాగ్రి మంచాలు వంట సామాగ్రి బట్టలు తో సహా కాళీ బూడిద కావడంతో నిలువనీడ లేకుండా పోయింది. విషయం తెలుసుకున్న ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ బాధిత కుటుంబాన్ని సందర్శించి నిర్మాణానికి కావలసిన సిమెంటు రేకులు ఐరన్ పైపులను చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబానికి శనివారం అందజేశారు. ఆరుబయట పరదాలు కట్టుకొని చలిలో ఉంటున్నారు. ఆరుగాలం కష్టించి పనిచేసిన ధాన్యం అపరాలు కూడా కాలిపోవడంతో తిండి గింజలు కూడా ఆ కుటుంబానికి కరువైనాయని తెలుసుకొని పెద్ద మనసుతో జమాల్ ఖాన్ వారిని భరోసా కల్పించి చేయూత అందజేశారు. ఈ కార్యక్రమంలో జెకె సిటీ ట్రస్ట్ ఇన్చార్జి సుభాని గ్రామ పెద్దలు నాసిర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి

**టీ మీడియా, జనవరి 21, విజయవాడ :**


వైసీపీకి రాజీనామా చేసిన మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి.. తాజాగా వైఎస్ షర్మిల సమక్షంలో విజయవాడలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి వైఎస్ షర్మిల సాదరంగా ఆయనను ఆహ్వానించారు. తనతోపాటు శెట్టి గంగాధర్, మరి కొంతమంది వైసీపీ శ్రేణులు కూడా కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ క్రమంలో త్వరలోనే రాష్ట్ర కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు ఉంటాయని కాంగ్రెస్ నేతలు ప్రకటించారు.

## 41వ రోజు కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

**టీ మీడియా, జనవరి 21, మహానంది:**


తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీల కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె మహానందిలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆదివారం 41వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ అంగన్వాడి సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి అవలంభిస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సావిత్రి, లక్ష్మీనారాయణమ్మ, జ్యోతి ఉషారాణి,తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు వాడకుండా నిషేధించడానికి కృషి చేయాలి

- జడ్పీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి

**టీ మీడియా, జనవరి 21, వనపర్తి బ్యూరో :**



ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిషేధించాలని కోరుతూ వనపర్తి పట్టణంలో ఆదివారం రోజు సంత ఉండడంతో హనుమాన్ టెక్డి లో ప్రేమ్ టైలర్ మన్యం ఆధ్వర్యంలో ఉచితంగా 500 పైగా గన్ని బ్యాగులను లోకనాథ్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టైలర్ మన్యం, లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ దుకాణాదారులకు ఇప్పటికే కవర్లు అమ్మవద్దని, వాడవద్దని అవగాహన కల్పించిన ప్రజలు ఇంకా ప్లాస్టిక్ కవర్లు వాడుతున్నారని 120 మైక్రాన్ల కన్నా తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించవద్దని, కవర్లు అమ్మితే జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కదిరే రాములు తదితరులు పాల్గొన్నారు.




## కూచిపూడి నృత్యకళకు పుట్టినిల్లు

- సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్

**టీ మీడియా, జనవరి 21, వనపర్తి బ్యూరో :**
కూచిపూడి నృత్య కళకు వనపర్తి పుట్టినిల్లు కావాలని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. గత నెల 24న హైదరాబాద్ గచ్చిబౌలిలో జరిగిన కూచిపూడి నృత్య మహోత్సవంలో వరల్డ్ రికార్డ్ సాధించిన విద్యార్థులకు గురువులకు సాహితీ వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. జిల్లా కేంద్రంలోని పానుగంటి శారదమ్మ సంస్కార భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ అనాదిగా కవులకు, కళాకారులకు వనపర్తి పుట్టినిల్లుగా వెలుగొందుతుందని ఇప్పుడు కూచిపూడి నృత్య కళకు కూడా వనపర్తి కేంద్రంగా మారాలని ఆయన పిలుపు నిచ్చారు.పిల్లలు చక్కటి కళాకారులుగా రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారనీ అందుకు కారణం గురువులు తల్లి దండ్రుల ప్రోత్సాహమేనని శంకర్ గౌడ్ అభిప్రాయ పడ్డారు. కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన తెలుగు భాషా సంరక్షణా సమి తి అధ్యక్షులు కందూరు నారాయణ రెడ్డి, ప్రముఖ రాజకీయ సామాజిక వేత్త శ్రీమతి ధనలక్ష్మి, హెడ్మాస్టర్ ఎస్.చంద్ర శేఖర్ మాట్లాడుతూ.. ప్రతిభ సాధిస్తున్న ప్రతి ఒక్కరినీ సాహితీ కళా వేదిక సభ్యులు ప్రోత్సహిస్తూ, సన్మానించడం అభినందనీయం అని చదువుతో పాటు పిల్లలకు జీవన నైపుణ్యాలపై కూడా అవగాహన కలిగించాలని అన్నారు.ఐదు వేల మంది కళాకారులతో జరిగిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో స్థానం సాధించుకున్న వనపర్తి జిల్లాకు చెందిన దాదాపు 50 మంది పిల్లలను ,వారి గురువులను నిర్వాహకులు శాలువ మెమెంటో, సర్టిఫికెట్, పుస్తకాలతో ఘనంగా సత్కరించారు.ఈనాటి కార్యక్రమంలో సాహితీ వేదిక సభ్యులు బైరోజు చంద్రశేఖర్ బండారు శ్రీనివాస్ గాయకులు సత్తార్ రామిరెడ్డి శివ లింగం రాములు యాదవ్ గంధం నాగరాజు కళాకారులు ప్రసన్న సుగుణ మల్లికార్జున్,పిల్లల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మృతిని భార్యకు భీమా చెక్కు అందజేసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, జనవరి 21, వనపర్తి బ్యూరో :**


మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తన స్వగృహంలో నాయకులను, కార్యకర్తలను కలసి సమస్యలను ఆలకించారు. అనంతరం ఇటీవల కడుకుంట్ల గ్రామానికి చెందిన చిలుక సాయికృష్ణ ప్రమాదానికి గురై మరణించాడు. పార్టీ తరుపున మంజూరైన 2,00,000/– లక్షల రూపాయల చెక్ ఆయన సతీమణి చిలుక.గీతకు అందజేశారు.రాజీవ్ చౌరస్తా నందు మధు కొత్తగా ఏర్పాటు చేసిన మొబైల్ షాప్ ప్రారబించారు.మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్ కుమారుడు రేవంత్ గౌడ్ ప్రమాదానికి గురై చేయి విరిగి చికిత్స పొందుతున్న విషయము తెలుసుకొని ఇంటికి వెళ్ళి పరామర్శించారు. పట్టణానికి చెందిన మొల్గారి.బాలచంద్రుడు అనారోగ్యంతో మరణించారు.అతని పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి వెంట చైర్మెన్, వైస్ చైర్మన్ గట్టు యాదవ్, వాకిటి. శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,మండల పార్టీ అధ్యక్షుడు మాణిక్యం,కోళ్ల. వెంకటేశ్, జత్రు నాయక్,మాజీ చైర్మెన్ వేణు గోపాల్ సర్పంచ్ హరిత బాలకృష్ణ, ఉంగ్లమ్మ. తిరుమల్ల,బండారు. కృష్ణ, జి.శివన్న,వెంకట్ సాగర్, చిట్యాల రాము, జోహెబ్బ్, విక్రమ్ గౌడ్, అక్కల.జ్యోతి, గంగపురి విక్రమ్,నరేష్,మంద.రాము, అనాపటి రాము ఉన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయంగా ఆలోచించాలి

- జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి నరేందర్

**టీ మీడియా , జనవరి 21, వనపర్తి బ్యూరో :**



విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనతో ఉండాలని జన విజ్ఞాన వేదిక వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని డిఎన్ఆర్ వోకేషనల్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతుల సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై"శాస్త్రీయ ఆలోచనలు" అనే అంశంపై క్లాస్ బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ అవగాహన పెంచుకోవడం ద్వారా మూఢనమ్మకాలను పారద్రోల వచ్చన్నారు. సమాజంలో జరుగుతున్న అశాస్త్రీయ భావజాలం మూఢనమ్మకాలపై విద్యార్థులు చైతన్యం కావాలని, రాజ్యం నుంచి మతాన్ని వేరు చేయడమే లౌకికవాదమని నేటి పాలకులు లౌకిక స్ఫూర్తికి విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నారని అందులో భాగంగానే డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్యాంశాలలో తొలగించారని విమర్శించారు. అదే విధంగా కార్యకర్తలను ఉద్దేశించి రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎం.డి జబ్బార్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వాలు విద్యావ్యతిక విధానాలను అవలంబిస్తున్నాయని ఉన్నోడికి ఒక విద్య లేనోడికి ఒక విద్య ఈ పాలక ప్రభుత్వాలు అందిస్తున్నాయని విద్య విద్యార్థులను దూరం చేసే కుట్రలో భాగంగా నూతన విద్యా ధానాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు దీనికి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం. ఆది,జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి,నాయకులు మల్లేష్,వీర, ప్రసాద్,నందు, రాహుల్,స్వప్న,శ్రీలత,ఉష,సురేఖ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## ఫిలిమ్ మేకింగ్ లో శిక్షణకు హాజరైన ఖని యూ ట్యూబర్స్

**టీ మీడియా, జనవరి 21, గోదావరిఖని :**


గోదావరిఖనికి చెందిన యూ ట్యూబర్స్ మేజిక్ రాజా,దామెర శంకర్,గొట్టె మహేష్ శనివారం మంచిర్యాలలో జరిగిన ఫిలిమ్ మేకింగ్ శిక్షణా శిబిరానికి హాజరై ప్రముఖ సినీ దర్శకుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, మంచిర్యాల జిల్లా సాంస్కృతిక సమాఖ్య సౌజన్యంతో తెలుగు టెలివిజన్ రచయితల సంఘం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో శనివారం నిర్వహించిన సినీ, టీవి, దర్శకులు, రచయితల శిక్షణా శిబిరంలో స్థానిక యూ ట్యూబర్స్ మేజిక్ రాజా, దామెర శంకర్, గొట్టె మహేష్ పాల్గొని 'మూలకథ, సన్నివేశ ప్రాధాన్యత, పాత్రల రూపకల్పన, ప్రారంభ– ముగింపు సన్నివేశాలు, సంఘటనల సృష్టి, 24 శాఖలపై అవగాహన, స్క్రీన్ ప్లే, నటీనటులు, సాంకేతిక నిపుణుల ఎంపిక' తదితర అంశాలలో శిక్షణ పొందారు.రాష్ట్ర తెలుగు టెలివిజన్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు 'నాగబాల' సురేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ శిక్షణా శిబిరంలో ప్రముఖ సినీ దర్శకులు వియన్ ఆదిత్య, ప్రేమ్ రాజ్, ప్రవీణ్ చందర్, ప్రముఖ స్క్రీన్ ప్లే, సినీ రచయిత శ్రీశైల మూర్తి,మానస్ శిక్షకులుగా వ్యవహరించగా ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిలుగా హాజరైన మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.పార్థ సారథి, కలెక్టర్ బదావత్ సంతోష్, విజయ్ కుమార్ తదితరులు ప్రశంసా పత్రాలను అందజేసి, అభినందించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి సుమారు 160 మంది శిక్షణార్థులు హాజరయ్యారు. పెద్దపల్లి జిల్లాలోని ఆసక్తిగల యూ ట్యూబర్స్, నటీ నటులకు, రచయితలకు శిక్షణనిచ్చేందుకు గోదావరిఖనిలో వర్క్ షాప్ నిర్వహించాలని తాను కోరగా సానుకూలంగా స్పందించిన సురేష్ కుమార్ మార్చి నెలలో నిర్వహించడం కోసం ప్లాన్ చేస్తామని తెలిపారని రాజా పేర్కొన్నారు.

## అసెంబ్లీ ప్రాంగణంలో జ్యోతీరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయాలి

- ఎమ్మెల్సీ కవిత

**టీ మీడియా, జనవరి 21, హైదరాబాద్:**


తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో జ్యోతీరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆధునిక భారత దేశంలో పునరుజ్జీవన ఉద్యమ పితామహుడిగా మహాత్మా జ్యోతీరావు పూలే కృషి చిరస్మరణీయమన్నారు. ఈ మేరకు కవిత ఆదివారం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. అణగారిన వర్గాలు, మహిళల పట్ల వివక్షకు చరమగీతం పాడుతూ ఈ దేశంలో సామాజిక సమానత్వానికి బాటలు వేసిన ఆద్యులని కొనియాడారు. వివక్షకు గురైన వర్గాల గుడిసెల్లో అక్షర దీపాలు వెలిగించిన కాంతిరేఖ పూలే అని వ్యాఖ్యానించారు. మహౌన్నతమైన పూలే వ్యక్తిత్వం తనను ఎంతగానో ప్రభావితం చేసిందని కవిత చెప్పారు. పూలేను తన గురువుగా అంబేద్కర్ ప్రకటించుకున్నారని గుర్తు చేశారు. ఉన్నతమైన, ఉదాత్తమైన ప్రజాస్వామిక భావనలు చట్టసభల్లో నిరంతరం ప్రతిఫలించాలనే ఉద్దేశంతో మహనీయుల విగ్రహాలు ఆ ప్రాంగణంలో నెలకొల్పడం గొప్ప ఆదర్శమని అన్నారు. గతంలో జాగఅతి నేతృత్వంలో జరిగిన ఉద్యమంలో ఉమ్మడి రాష్ట్రంలోనే అసెంబ్లీ ప్రాంగణంలో డా.అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు జరిగిందని గుర్తు చేశారు. ఇది అందరికీ గర్వకారణమని చెప్పారు. సమానత్వ స్ఫూర్తిని అనునిత్యం చట్టసభల స్మఅతిపథంలో నిలిపే సదుద్దేశంతో మహాత్మా జ్యోతీరావు పూలే విగ్రహ ఏర్పాటు కూడా తెలంగాణ అసెంబ్లీలో జరగడం అవసరమన్నారు.

## ఫిబ్రవరి 19 నుంచి పాతగుట్ట వార్షిక బ్రహ్మోత్సవాలు

**టీ మీడియా, జనవరి 21, యాదగిరిగుట్ట :**


యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి అనుబంధంగా కొనసాగుతున్న పూర్వగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం (పాతగుట్ట) 2024 వార్షిక బ్రహ్మోత్సవాలను ఫిబ్రవరి 19నుంచి 25వ తేదీ వరకు జరుపుతున్నట్లు ఆలయ ఈఓ రామకృష్ణారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఫిబ్రవరి 15 నుంచి 18వ తేదీ వరకు ఆలయంలో అధ్యయనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అధ్యయనోత్సవాల్లో భాగంగా పాతగుట్టలో భక్తులతో జరిపించే నిత్య కల్యాణం హోమాలు రద్దు చేస్తున్నట్లు వివరించారు. ఫిబ్రవరి 22న రాత్రి 8గంటలకు నిర్వహించే స్వామివారి తిరు కల్యాణ మహోత్సవంలో భక్తులందరూ పాల్గొనేందుకు వీలుగా కల్యాణ టికెట్‌ను రూ.600గా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 24వ తేదీ రాత్రి 8గంటలకు దివ్య విమాన రథోత్సవాన్ని పాతగుట్ట ఆలయం ముందు భాగం నుంచి స్వామివారి కల్యాణ మండపం వరకు ఊరేగిస్తామని తెలిపారు. ఫిబ్రవరి 25న స్వామివారి అష్టోత్తర శతఘటాభిషేకంతో ఉత్సవాలు పరిపూర్ణం అవుతాయని తెలిపారు.




## బైక్స్ షోరూం ప్రారంభోత్సం

- శ్రీ గాయత్రీ ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సూరగౌని శ్రీనివాస్ గౌడ్

**టీ మీడియా, జనవరి 21, వనపర్తి బ్యూరో :**
కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని న్యూ బస్టాండ్ మస్జిద్ ముందు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వాసవి ఎలక్ట్రికల్ బైక్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిర్వాహకులు లక్ష్మణ స్వామి, మణిదీప్ ఆహ్వానం మేరకు ఆదివారం ఉపాధ్యాయులు గణిత శాస్త్ర ఫోరం జిల్లా కార్యదర్శి దగడాల శ్రీకాంత్ తో కలిసి శ్రీ గాయత్రీ ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సూరగౌని శ్రీనివాస్ గౌడ్ పూజా ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.నేటి యువతరం విద్యా, వైద్యం, ఉపాధి, రంగాల్లో దినదినాభివృద్ధి చెంది విజయవంతం అవ్వాలని స్వయం శక్తితో ఎదిగేందుకు వివిధ రూపాలలో సొంత వ్యాపారం ఏర్పరుచుకోవడం సంతోషకరమని తాము ఏర్పరచుకున్న వ్యాపార రంగాల్లో దినదినాభివృద్ధి చెందుతూ విజయవంతం అవ్వాలని ఆకాంక్షిస్తూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం సూరగౌని శ్రీనివాస్ గౌడ్ ని నిర్వాహకులు శాలువాలతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, యువకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.



## నాటి జ్ఞాపకాలు నేడు స్మృతులు

- పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**టీ మీడియా, జనవరి 21, జన్నారం:**
నాటి జ్ఞాపకాలు నేడు స్మృతులయ్యాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ లో 1999–2000 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థులు ఆదివారం రోజున "పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక" మహోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా 1999–2000 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాలలో వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని వారి, వారి కుటుంబాల పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజులను గత స్మృతులను నెమరు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని మరల తిరిగిరాని మధుర స్మృతులని పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. తమ సహ విద్యార్థులు ఎవరైనా అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటే వారికి అందరూ కలిసికట్టుగా ఉండి ఆర్థిక సహాయం అందిస్తామని, అలానే పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. 25 సంవత్సరాల తర్వాత ఈ పాఠశాలలో తమ విద్యార్థులను తోటి ఉపాధ్యాయులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం కిషన్, పాపేశ్వర శర్మ , గంగన్న, మధుసూదన్, శకుంతల, రజిని, సరళ, అంజితరావు, లక్ష్మణ్, విజయ్ కుమార్, రాజమౌళి లతో పాటు పూర్వ విద్యార్థులు, ఎండి అలీమ్, పర్ల శంకర్, బచ్చలి కృష్ణ, పొరల్ల సురేష్, శీల మహేష్ , కాసం సంతోష్, రమేష్, మహేష్, రాజ్ కుమార్, సురేష్, దుమళ్ళ రమేష్, శ్రీకాంత్, అన్వేష్, నాగరాజ్, కవిత, వనిత, సునీత, పావని,లక్ష్మి , నవిత, సుమలత, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంపు

**టీ మీడియా, జనవరి 21, మధిర :**



మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రంథాలయం నందు షిఫా ఛాతి అండ్ మెటర్నటి హాస్పిటల్ మధిర వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు ను ఆదివారం నిర్వహించారు. ఈ క్యాంపు నందు డాక్టర్ మహ్మద్ అమ్జద్ షరీఫ్ పలు రకాల వ్యాధులకు సంబంధించిన వారిని పరీక్షించి తగిన మందులను అందించారు. ఈ ఉచిత క్యాంప్ ను మడుపల్లి గ్రామ ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకున్నారు.

## పురాతన శివాలయంలో గుప్త నిధుల కోసం తవ్వకాలు

**టీ మీడియా, జనవరి 21, మహానంది:**


పురాతన శివాలయంలో గుప్త నిధుల కోసం గుర్తు తెలియని వ్యక్తులు తవ్వకాలు జరిపినట్లు గుత్తేదారుడు కందుల రఘురామి రెడ్డి ఆదివారం తెలిపారు. మహానంది మండలం, బుక్కాపురం పొలిమేరలో ని అల్లినగరం గ్రామం వద్ద మహానందీశ్వర స్వామివార్ల మాన్యం భూమిని గుత్తేదారుడు గత కొన్నేళ్ల నుంచి సాగు చేసుకుంటున్నాడు. ఇక్కడ పురాతన ఆలయం వుంది.ఆలయంలో శివలింగంతో పాటు నంది విగ్రహం ఉంది. పూర్వం ఆలయానికి చెందిన గోవులను ఇక్కడి నుండి నిత్యం అడవికి తీసుకెళ్లే వారని తెలుస్తుంది. పూర్వం నిర్మించిన ఆలయం కావడంతో గుప్త నిధులు ఉండవచ్చు నని గుర్తు తెలియని వ్యక్తులు శనివారం రాత్రి పూజలు నిర్వహించి తవ్వకాలు జరిపినట్లు తెలుస్తుంది. గతంలో కూడా ఇక్కడ తవ్వకాలు జరిపిన విషయం తెలిసిందే.



# నేడు అయోధ్య కు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

**టి మీడియా,జనవరి 21,ఉత్తర ప్రదేశ్:**
శ్రీరాముడు జన్మించిన పుణ్యభూమి అయోధ్యలో రామయ్య ప్రాణప్రతిష్ఠ వేడుకకు ఇంకా ఒక్కరోజు మాత్రమే సమయం ఉంది. సోమవారం మధ్యాహ్నం 12.05 గంటలకు బాలరామచంద్రుడి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం జరగనుంది. ప్రపంచం నలుమూలల నుంచి తరలివస్తున్న భక్త జనం సాక్షిగా ఆగమ శాస్త్ర పద్ధతుల్లో బలరాముడికి ప్రతిష్ఠించనున్నారు. రామ మందిర శంకుస్థాపనలో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం అయోధ్యకు వెళ్లనున్నారు.

## ప్రధాని మోదీ షెడ్యూల్...
ప్రధాని మోదీ సోమవారం ఉదయం 10.25 గంటలకు అయోధ్యలోని కొత్త మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు.అక్కడి నుంచి హెలిప్యాడ్ ద్వారా ఉదయం 10.55 గంటలకు రామయ్య ఆలయానికి చేరుకుంటారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆలయాన్ని సందర్శిస్తారు.ఇక మధ్యాహ్నం 12.05 గంటలకు ప్రాణప్రతిష్ఠ పూజ కార్యక్రమంలో ప్రధాని పాల్గొంటారు. ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం మధ్యాహ్నం 12.55 గంటల వరకు కొనసాగనుంది.

రామ మందిర ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం 1.00 గంటలకు ప్రధాని మోడీ బహిరంగ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటల వరకు భక్తులతో మమేకమయ్యే బహిరంగ కార్యక్రమంలోనే ఉంటారు.ఇక మధ్యాహ్నం 2.10 గంటలకు కుబేర్ తిలా ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. దాంతో ప్రధాని షెడ్యూల్ పూర్తవుతుంది.
కాగా, ప్రాణప్రతిష్ఠ కోసం ప్రధాని 11 రోజుల పాటు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. అనుష్ఠాన్ సమయంలో వివిధ ఆచారాలను ప్రధాని ఆచరిస్తున్నారు. ప్రత్యేక ఆచారం జనవరి 12న ప్రారంభమైంది. ఇందుకోసం ప్రధాని నేలపైనే నిద్రిస్తూ.. కేవలం కొబ్బరి నీళ్లనే తీసుకుంటున్నారు.



# బీఆర్ఎస్‌ను బొంద పెట్టే మొనగాడు పుట్టలేదు

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**టీ మీడియా, జనవరి 21, హైదరాబాద్ :**
సీఎం రేవంత్‌రెడ్డి పై ఎంపీ స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే ఫైర్ అయ్యారు. విదేశాల్లో బీఆర్ఎస్‌పై అనుచితంగా మాట్లాడిన రేవంత్‌రెడ్డి తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దావోస్ లో రేవంత్‌రెడ్డి తెలంగాణ పరువు తీశారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌ను బొంద పెడుతామన్న రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు.బీఆర్ఎస్‌ను బొంద పెట్టే మొనగాడు పుట్టలేదన్నారు. గతంలో కేటీఆర్ దావోస్ వెళ్లినప్పుడు కేటీఆర్ ఎంతో హుందాగా ప్రవర్తించారు. పెట్టుబడులు సాధించడంలో క్రియాశీలకంగా వ్యవహరించారని గుర్తు చేశారు. దేశంలోనే రోల్ మోడల్ తెలంగాణాను అభివృద్ధి చేసింది కేసీఆరే. అలాంటి కేసీఆర్‌ని తూలనాడడం కరెక్ట్ కాదన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమన్నారు.



# బాధిత కుటంబానికి అర్థిక సహాయం అందించిన డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, జనవరి 21, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణం రాజానగరం కి చెందిన కాంగ్రెస్ నాయకులు రాంచరణ్ నాయనమ్మ కస్తూరి బండలమ్మ శనివారం రాత్రి స్వర్గీయులు అయినారు అని తెలుసుకున్న మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి టీపీసీసీ డిసిప్లనరీ కమిటీ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి కుమారుడు ఏఐపిసి స్టేట్ కో ఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి వారి ఆత్మ శాంతించాలి అని కోరుకుని , వనపర్తి పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరె రాములు , వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ ఎన్ఎస్యుఐ అధ్యక్షులు దివాకర్ యాదవ్, రోహిత్ చే కొంత అర్థిక సహాయం అందించడం జరిగింది.వీరితో పాటు రమేష్, కార్తీక్ తదితరులు వెళ్లడం జరిగింది .

# పలు కుటుంబాలను పరామర్శించిన రావుల

**టీ మీడియా, జనవరి 21, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలో గట్టు.దినేష్ కుటుంబంతో పాటు పలువురిని పరామర్శించిన రావుల ఇటీవల ఉన్నత చదువుల కోసం యునైటెడ్ స్టేట్స్ వెళ్ళి మరణించిన గట్టు.దినేష్ తల్లితండ్రులు గట్టు.లావణ్య వెంకన్న దంపతులను కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర సంతాపం తెలిపారు.ఏకైక కుమారుణ్ణి కోల్పోవడం దురదృష్టకరం అని ఆ లోటు పుడ్చలేనిది అని అన్నారు.మనో నిబ్బరంతో వుండాలని ఇంకా ఏమైనా అమెరికాలో ఫార్మాలిటీస్ ఉన్న తాను సహాయ పడతానని అన్నారు.అనంతరం పోలిశెట్టి బ్రదర్స్ అమ్మ సులోచనమ్మ మరణం పట్ల సంతాపం తెలిపి పరామర్శించారు.గంధం. బాలపీరు చెల్లెలు బాలకృష్ణమ్మ మృతి నన్ను బాధించింది అని అన్నారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్ అబ్బాయి రేవంత్ గౌడ్ ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న రావుల వారిని పరామర్శించారు.రావుల చంద్రశేఖరరెడ్డి వెంట జెడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి,వైస్ చైర్మన్ వాకిటి. శ్రీధర్ మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ , పాకనాటి.కృష్ణ, బీచుపల్లీ యాదవ్, నందిమల్ల.రమేష్, ఎం. డి గౌస్,సయ్యద్. జెమీల్,ఫజల్,ఖాదర్,బాలు నాయుడు, గంధం.నాగరాజు, మాజీ కౌన్సిలర్ ఇందిరమ్మ తదితరులు ఉన్నారు.



# స్థానిక సంస్థలను బలోపేతం చేస్తాం

- సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత
- పేదలకు అండగా అభయహస్తం
- స్థానిక సంస్థలకు నిధుల పరంపర
- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



**టి మీడియా, జనవరి 21, మేళ్ళ చెరువు రూరల్ :**
పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆదిశగా ప్రభుత్వం సమపాలన అందిస్తుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ నియోజక వర్గంలోని మట్టంపల్లి, మేళ్లచెరువు, చింతల పాలెం మండలాల్లో విస్తృతంగా పర్యటించి పలు గ్రామ పంచాయతీలు, అంగన్వాడీ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ..ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో సమపాలన అందిస్తుందని అన్నారు. గత పాలకుల వివక్షత వలన స్థానిక సంస్థలు పూర్తిగా నిర్వీర్యం చెందాయని పలుచోట్ల జి.పి, అంగన్వాడీలు చేపట్టాక పోవడంతో హుజూర్ నగర్ నియోజక వర్గ పరిధిలోని 20 గ్రామాలలో జాతీయ సంస్థ అయిన పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా రూ. 5 కోట్ల నిధులు మంజూరు అనంతరం తదుపరి నిర్మాణాలు చేపట్టి ప్రారభించుకోవడం జరిగిందని అన్నారు. జిల్లాలో సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని అలాగే స్థానిక సంస్థలకు నిధుల పరంపర కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో లిఫ్ట్ లు, బ్రిడ్జ్ లు, సబ్ స్టేషన్లు, ఇండ్లు అందించామని అన్నారు. అంతకుముందు మట్టంపల్లి మండలంలోని కాల్వ పల్లి, దోనబండ కొత్త తండాలో రూ.13 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ, రూ.25 లక్షలతో చేపట్టిన గ్రామపంచాయతి భవనాలు ప్రారంభించారు. అంగన్వాడీ కేంద్రానికి మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యార్థం కొరకు రూ. లక్ష యాభై వేలు అలాగే సి.సి. రోడ్లు నిమిత్తము జి.పి కి రూ. 3 లక్షల 50 వేలు మంజూరు చేశారు. అమరారం లిఫ్ట్ ను 15 రోజుల్లో మరమ్మతులు చేపట్టి అందుబాటులోకి తెస్తామని ప్రజలు హామీ ఇచ్చారు. లాలి తండాలో జి.పిని ప్రారంభించి కాంపౌండ్ వాల్ కి రూ. 5 లక్షలు మంజూరు చేశారు. ఈ పంచాయతీ పరిధిలో ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పనులకు రూ.8 లక్షల రూపాయలను ఆ శాఖ కమిషనర్ తో ఫోన్ లో మాట్లాడి నిధులు మంజూరు చేయాలని సూచించారు. గత పాలకుల పాలనలో గ్రామాలలో చేసిన పనులకు బిల్లులు చెల్లించక సర్పంచులు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పసిపిల్లలకు మెరుగైన సౌలతులు కల్పించనున్నట్లు తెలిపారు. తదుపరి మేళ్లచెరువు మండలం వేపల మాధవరం లో జి.పి.ని అలాగే చింతల పాలెం మండలం రేపల్లె, ఎర్రకుంటతండాలలో జి.పి భవన్ లను ప్రారంభించారు. తదుపరి పులిచింతల ప్రాజెక్టు కాలనిలో రూ. 80 లక్షల వ్యయం తో చేపట్టే సి.సి. రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, డిడబ్ల్యూఏ జ్యోతి పద్మ, డి.ఎస్.ఓ మోహన్ బాబు,కోదాడ డీఎస్పీ ప్రకాశ్ యాదవ్, వివిధ మండలాల తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి ఖిల్లా రోప్‌వే పనులకు టెండర్లు పిలుస్తాం

- మంత్రి కోమటిరెడ్డి



**టీ మీడియా, జనవరి 21, యాదాద్రి భువనగిరి :**
భువనగిరి లో రూ.100 కోట్లతో స్టేడియం నిర్మించి జాతీయస్థాయిలో హైదరాబాద్ తర్వాత ఇక్కడ క్రీడలు నిర్వహించే విధంగా ఏర్పాటు చేస్తామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లో పలు అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బస్వాపూర్, మోడల్ క్రికెట్ స్టేడియం, భువనగిరి మున్సిపాలిటీ గురించి అధికారులతో చర్చించామన్నారు.భువనగిరి ఖిల్లా రోప్‌వే పనులకు తొందరలోనే టెండర్లు పిలుస్తామని పేర్కొన్నారు. కొలనుపాక వద్ద వాగు పై రూ.17 కోట్లతో నిర్మాణం చేపడుతామని చెప్పారు. స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేసి, టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు.

# గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ధనలక్ష్మి



**టీ మీడియా, జనవరి 21, చింతూరు :**
ఆదివారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరు మండలంలో ఏజి కొడెరు సచివాలయంలో పరిధిలో మండలంలో ఏజి కొడేరు, మల్లితోట, చట్టి సచివాలయం పరిధిలో వీరాపురం, చట్టి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే ధనలక్ష్మి. గ్రామలలో ప్రతి ఇంటికి వెళ్లి ఈ నాలుగు సంవత్సరాలు కాలంలో మన ప్రభుత్వంలో మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఆయా పథకాల ద్వారా లబ్ధిదారులకు నగదు ఎంత వచ్చిందో కూడా తెలియజేశారు. రానున్న కాలంలో కూడా ఈ సంక్షేమ పథకాలను మరింత పకడ్బందీగా అమలు చేస్తామని తెలియజేశారు. అర్హత ఉండి, సంక్షేమ పథకాలు అందని వారికి, సరిచేసి, అర్హులైన వారందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేచించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండల కన్వీనర్, ఎంపీపీ, జడ్పిటిసి ,వైస్ ఎంపీపీలు, సర్పంచులు సొసైటీ ప్రెసిడెంట్, వివిధ కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్ కోఆప్షన్ నెంబర్, వైస్ సర్పంచులు, వార్డ్ మెంబర్లు, సచివాలయం కన్వీనర్లు గృహసారదులు, ఎక్స్ సర్పంచ్లు ఎక్స్ ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవావళి విముక్తి ప్రదాత లెనిన్

- సిపిఎం రాష్ట్ర నాయకులు మిరియం



**టి మీడియా, జనవరి 21, ఖమ్మం :**
ప్రపంచ మానవాళి విముక్తికై కృషిచేసి ప్రపంచంలోనే తొలి సోషలిస్టు రాజ్యాన్ని సాధించిన మహా నాయకుడు విముక్తి ప్రదాత లెనిన్ అని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు మిరియం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఖమ్మం సుందరయ్య భవనంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన "లెనినిజం %--% సమకాలీన ప్రపంచం" అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ వేల సంవత్సరాల నుండి కొనసాగిన దోపిడీని తుదముట్టించి సమ సమాజాన్ని నిర్మించారని ఆయన కొనియాడారు. మార్క్స్ శాస్త్రీయ సిద్ధాంతాన్ని ఆచరణలోకి ఆయన తీసుకువచ్చారని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి, సంపద ప్రజలందరికీ సమానంగా అందాలని లెనిన్ ఆకాంక్షించారని అన్నారు. లెనిన్ భారత స్వాతంత్ర్యోద్యమాన్ని కూడా బలపరిచారని తెలిపారు. బ్రిటిష్ వలస పాలన అంతం కావాలని, అందుకోసం పోరాడుతున్న భారత ప్రజలకు లెనిన్ సంఘీభావం తెలిపారని అన్నారు. ప్రపంచ శ్రామిక ప్రజలందరికీ సకల పౌకర్యాలు అందాలని, అది సోషలిస్టు వ్యవస్థలోనే సాధ్యమని లెనిన్ భావించారు. అందుకోసం ఆయన జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. ఈ సభలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు మాచర్ల భారతి, సీనియర్ రాష్ట్ర నాయకులు ఎం.సుబ్బారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రం, జిల్లా కమిటి సభ్యులు బండారు రమేష్, ప్రముఖ విద్యావేత్త ఐ.వి.రమణారావు, డా?భారవి తదితరులు పాల్గొన్నారు.

# రేలా పండగా నిర్వాహక కమిటీ ఏర్పాటు

- ఆదివాసి సంక్షేమ పరిషత్ (ఏ ఎస్ పి)



**టీ మీడియా, జనవరి 21, చింతూరు :**
అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలో ఆదివారం ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఎస్ఎంఎస్ హాస్టల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా చింతూరు డివిజన్ అధ్యక్షులు కారం రవి మాట్లాడుతూ ఫిబ్రవరి 9 10 11 న జరిగే జాతీయస్థాయి రేల పండగ విజయవంతం చేయాలని రేల పండగను వీక్షించే సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఆదివాసులకు అన్ని విధాలుగా సౌకర్యం కల్పించాలని రేల పండగ నిర్వహణ కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ రేల పండగ స్టేజిని పరిశీలిస్తూ రేల పండగ పనులు వేగవంతం చేయాలని ఆదివాసి నాయకులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సున్నం వెంకటేశ్వర్లు ,అడ్వకేట్ మడివి రవితేజ , ఆదివాసి టీచర్ అసోసియేషన్ కారం చంద్రరావు ,పూణెం బాబురావు ,బాబు శ్రీను ఆదివాసి ఉద్యోగ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూసం. శ్రీను, ఆదివాసి సంక్షేమ పరిషత్తు చింతూరు డివిజన్ నాయకులు మినప నాగేశ్వరావు ,మల్లం ఆనంద్, కారం కన్నారావు మీడియం రమణమ్మ, కూర నారాయణ, సరియం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టీ మీడియా 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**టీ మీడియా, జనవరి 21, పెబ్బేరు:**
పెబ్బేరు పట్టణ కేంద్రంలో ఆదివారం టీ మీడియా 2024 క్యాలెండర్ ను వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుండి విజయవంతంగా కొనసాగుతున్న టీ మీడియా డిజిటల్ తెలుగు దినపత్రిక నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజలకు ప్రభుత్వానికి ప్రతినిధిగా ఉంటూ డిజిటల్ తెలుగు దినపత్రిక టీ మీడియా క్యాలెండర్ ఆవిష్కరిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, పెబ్బేర్ మున్సిపల్ కౌన్సిలర్లు సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులు సాగర్, గంధం రాజశేఖర్, గంధం రంజిత్ కుమార్, పి.శివసాయి, మోతె లక్ష్మీకాంత్, రాజు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి ఆలయ నిర్మాణం అద్భుతం

### కేంద్ర మంత్రి ఆర్కే సింగ్

**టీ మీడియా, జనవరి 21, యాదాద్రి భువనగిరి :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయం మహా అద్భుతంగా పునర్నిర్మించారని కేంద్ర మంత్రి ఆర్ కే సింగ్ కితాబిచ్చారు. ఆదివారం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఆలయ నిర్మాణ రీతులపై ఆనందం వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణాన్ని ఎంతో వైభవంగా తీర్చిదిద్దారన్నారు. అంతకుముందు ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.




# ఐఎన్‌టియుసీ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**టీ మీడియా, జనవరి 21, ముదిగొండ :** ఐఎన్‌టియుసీ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే ఉత్సవాలను ఘనంగా ఖమ్మం జిల్లాలో నిర్వహించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి పంపి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు సంజీవరెడ్డి భవన్ లో ఐఎన్టీసీ నగర అధ్యక్షులు నరేష్ నాయుడు అధ్యక్షన జరిగిన జిల్లా వర్కింగ్ కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ జిల్లా కేంద్రం పాటు మండల కేంద్ర మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని తెలిపారు అనుబంధ సంఘాలు ఆటో హమాలీ బిల్డింగ్ వర్కర్స్ మిషన్ భగీరథ అంగన్వాడి ఆటో వర్కర్స్ యూనియన్ మండలం పట్టణ కమిటీలు పూర్తిస్థాయిలో ఫిబ్రవరిలో జిల్లా కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల పట్టణ బాధ్యులు సహకరించాలని కోరారు ఈ సమావేశంలో విప్లవ కుమారు,ఎస్వీ రమణ. రంగనాథం, సూరిబాబు, నరుకుమల్ల అప్పారావు ,రమణకుమార్, శ్రీరాములు నాయక్, భవాని,పద్మ పాల్గొని ప్రసంగించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేస్తున్న నామినేటెడ్ పోస్టుల్లో ఐఎన్టిసి లో అంకితభావంతో పనిచేస్తున్న వారికి కల్పించాలని తీర్మానం చేయడం జరిగింది మరియు ఖమ్మంలో అసంఘాయుక్త రంగంలో పనిచేస్తున్న కార్మికుల కోసం ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని తీర్మానించడం అయినది
ఈ సమావేశంలో వివిధ మండల బాధ్యులు రమేష్ లక్ష్మయ్య రాంప్రసాద్ నాగేశ్వరరావు లావుడియా మంగ రమణ బొడ్డు సైదులు భాష నాగరాజు ప్రభాకర్ ప్రసాద్ సంగయ్య రాములు సురేషు జయరాజు బాలకృష్ణ రవీందర్ కిరణ్ ఉమా రావు జోగారావు వీరబాబు రామకృష్ణ మహేష్ మరియు అధిక సంఖ్యలో అనుబంధ సంఘాలు బాధ్యులు పాల్గొన్నారు

# ఇంటింటికి అయోధ్య రాముని అక్షింతలు భక్తులకు పంపిణీ



**టీ మీడియా, జనవరి 21, మహానంది:**
మహానంది మండలం గాజులపల్లెలో ఇంటింటికి వెళ్లి శ్రీ అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. అయోధ్యలో ఈనెల 22వ తేదీన శ్రీరామ మందిరం ప్రారంభోత్సవ మహోత్సవాల సందర్భంగా శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్, విశ్వహిందూ పరిషత్ ధార్మిక ఆర్ఎస్ఎస్ సంస్థల ఆధ్వర్యంలో అయోధ్య రామ మందిరం నుండి వచ్చిన కరాపత్రాలు, ఆలయ నిర్మాణ ఫోటోలు,అక్షింతలు, ప్రజలకు భక్తులకు పంపిణీచేశారు.ఈకార్యక్రమంలో శ్రీరామభక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# టి మీడియా క్యాలెండర్ లు అందజేత





టి మీడియా, జనవరి 21, పెబ్బేరు :మండలం లోని వివిధ ప్రముఖులు ముఖ్యం గా డాక్టర్ నాగరాజు జనరల్ సర్జన్ ఎండి ఎమ్మెస్ వనపర్తి కి, నరేందర్ రెడ్డి కి టీ మీడియా 2024 క్యాలెండర్ అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమం స్థానిక విలేకరి రఘు నిర్వహించడం జరిగింది.